విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 10, నవంబర్ 2024

రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సీపీఐ

విశాలాంధ్ర-డోన్ : రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న జరిగే సచివాలయం దగ్గర ఆందోళన నిర్వహిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు అన్నారు. శని వారం మండలంలోని ఎద్దుపెంట గ్రామ సీపీఐ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి ఎర్రి స్వామి నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడులు పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె.రామాంజ నేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా నాలుగు నెలలు కావస్తున్న ఆయన ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారని, దీంతో ప్రజలంతాసంపూర్ణ మెజార్టీ ఇచ్చారన్నారు. కూటమికి 164 స్థానాలు, వైసీపీకి 11 స్థానాలకే వారిని పక్కన పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర దేశాల నుంచి వేలు ఖర్చు పెట్టుకుని ప్రజానీకమంతా నిన్ను గెలిపించుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలకు రెండు సెంట్లుచొప్పున ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర సామాగ్రి ఖర్చులకు ఐదు లక్షల పెంచి గృహ నిర్మాణం మంజూరు చేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మాణం కోసం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 1న సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల సచివాలయం వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంనికి హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు నింపాలని రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెరువుల నింపుతున్నామని, లక్కాసాగరం పంప్ హౌస్ దగ్గర బటన్ నొక్కి హంగామా చేశారని,రైతులకు ఆశ చూపించి రైతు లచెవిలో పూలు పెట్టి వెళ్లిపోయాడన్నారు. ఆయనకు కూడా రైతులు చెవిలో పూలు పెట్టి ఇంటికి సాగనంపారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కప్పట్రాళ్లగ్రామాన్ని సందర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారన్నారు. యురేనియం తవ్వకాలు తక్షణమే ఆపాలన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు యురేనియం తవ్వకాలను ఆపాలని పల్లెంత మాట మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సుంకయ్య, సీపీఐ మండల కార్యదర్శి నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వరదరాజు, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు వాసు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్‌కె రామ్మోహన్, సీనియర్ నాయకులు ఓబులాపురం వెంకటరాముడు, జయ రాముడు, సుధాకర్, పెద్ద రంగన్న, మూలింటి నాగేశ్వరరావు, సుదర్శనం, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ చరిత్రలో లిఖించేలా అభివృద్ధి చేస్తా : సీఎం

విశాలాంధ్ర – శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దర్శించుకుని సేవించుకున్నారు. ముందుగా విజయవాడ నుండి శ్రీశైలంలోని పాతాళగంగ వద్దకు సీ ప్లేయిన్‌లో వచ్చి అక్కడ నుండి రోప్ వే మార్గంలో శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంత స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఏపీ సీఎంను ఆలయ అర్చక వేద పండితులు స్వామి అమ్మవార్ల జ్ఞాపికలను, తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. భారతదేశంలోని శ్రీశైలాన్ని అభివృద్ధి పుటల్లో నిలబెట్టేందుకు శ్రీశైలం క్షేత్రం చుట్టూ ఉన్న ఆలయాలు, అడవి ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని వనరులను వినియోగించుకుందామన్నారు. పర్యాటక కేంద్రాన్ని పెద్ద

స్థాయిలో ప్రపంచ చరిత్రలో నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పర్యాటక అభివృద్ధితోనే రాష్ట్రానికి ఆదాయ వనరులు పెరుగుతాయని చంద్రబాబు నాయుడు పాత్రికేయుల సమావేశంలో తెలిపాడు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్యేలు ఉండ రాజశేఖర్ రెడ్డి, గౌరు చరిత, గిత్త జయ సూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు.

కోచ్ మేనేజర్‌లుగా వెంకటేశ్వర్లు, ముస్తహీర్

విశాలాంధ్ర – నందికొట్కూరు: విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 12 నుండి 16 వరకు జమ్మూ కాశ్మీర్లో జరగబోయే అండర్– 14 బాలుర ఫెన్సింగ్ జాతీయ క్రీడలలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు కోచ్‌గా జిల్లా మిడుతూరు మండలం చౌట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ముస్తాహిర్‌ను, మేనేజర్‌గా కదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లును నియమిస్తూ శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి పి.శ్రీనాథ్ తెలిపారు. వీరు ఇరువురు స్వయానా జాతీయ స్థాయి, విశ్వ విద్యాలయ స్థాయి క్రీడాకారులు, ఎన్నో జాతీయ క్రీడలకు కోచ్ మేనేజర్ లుగా వ్యవహరించిన అనుభవం ఉన్నట్లు తెలిపారు.

గుండం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని కోరుమాను పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ గుండం ఆంజనేయ స్వామి ఆలయంకు శని వారం భారీగా భక్తులు తరలివచ్చారు. పవిత్ర కార్తిక మాసం రెండవ శనివారం సందర్భంగా ఆంజనేయ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఎదురుగా ఉన్న గుండం నీటిలో మహిళలు భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారికి పూజలు చేశారు. కోరుమానువల్లి, ఉమ్మాయిపల్లి, తోళ్లమడుగు, అబ్దుల్లాపురం, చింతలాయపల్లి తదితర గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అబ్దుల్లాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం గావించారు.

మృతికి నివాళులర్పించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలోని చైతన్య హై స్కూల్ కాలనీకి చెందిన బుర్రానుద్దీన్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆర్ అండ్ బీ శాఖ మంత్రి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి వారి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అవుకులో ఆధార్ స్పెషల్ క్యాంప్..

విశాలాంధ్ర –అవుకు: మండలంలోని విద్యార్థుల కోసం అవుకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ స్పెషల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంగన్న శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాల విద్యార్థులు మరియు కాలేజీల విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడురోజుల ఆధార్ స్పెషల్ క్యాంపును నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ ఆధార్ స్పెషల్ క్యాంపులో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులు తమ ఆధార్ కార్డులలో ఏవైనా పొరపాట్లు ఉన్నా అన్ని రకాల మార్పుల కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ స్పెషల్ ఆధార్ క్యాంప్లో రామాపురం ఒకటవ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వెంకటేష్ నాయక్, గుండ్ల సింగవరం డిజిటల్ అసిస్టెంట్ సురేష్ నాయక్, సింగనపల్లి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ భీముడు నాయక్ లు పాల్గొని ఆధార్ స్పెషల్ క్యాంపును నిర్వహిస్తున్నారని అన్నారు.

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు

విశాలాంధ్ర – కోవెలకుంట్ల : ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. నంద్యాల నుంచి వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ సీఐ సువాసిని ఎక్సైజ్ ఎస్సైలు మారుతి ప్రసాద్, సందీప్ యాదవ్, ప్రవీణ్ కుమార్ నాయక్ పలుచోట్ల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోవెలకుంట్లలోని ఎల్ఎం కాంపౌండ్‌కు చెందిన శ్రీరాముల అచ్చమ్మ ఇంట్లో సోదాలు నిర్వహించగా 16 అక్రమ మద్యం బాటిళ్లు పట్టుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోండి

విశాలాంధ్ర – కోడుమూరు : మండలములోని గ్రామ ప్రజలు ఆదివారం నిర్వహించే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ వెంకటేష్ నాయక్ కోరారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటర్ లిస్టులో నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉంటే ఆదివారం నాడు నిర్వహించే ఓటర్ నమోదు కార్యక్రమంలో ఫారం–6 అప్లికేషన్ అందజేయాలన్నారు.

సోషల్ మీడియా ప్రతినిధులపై అక్రమ అరెస్టులు తగదు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: వైసీపీ సోషల్ మీడియా వారిని పోలీసులు టార్గెట్ చేయడం సరి కాదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీ సోషల్మీడియా ప్రతినిధులపైన పోలీసులు చేపడుతున్న అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ యుగందరబాబుకు కాటసాని రాంభూపాల్

రెడ్డితో పాటు మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు సూర్య నారాయణ రెడ్డి, శిల్పా భువనేశ్వర రెడ్డి, రామలింగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని, అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ అన్న భేదం లేకుండా పోలీసులు చర్యలు తీసుకో వాలని కోరారు. కేవలం వైఎస్సార్సీపీ సోషల్మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం కక్షపూరిత చర్యగా తాము భావిస్తున్నామని, డైవర్ట్ రాజకీయాలు చేయడం తగదని కాటసాని హితవు పలికారు.

యాగంటి క్షేత్రంలో మహిళా అఘోరి

విశాలాంధ్ర– బనగానపల్లె : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన మహిళ అఘోరి (నాగసాధు) శనివారం తెల్లవారుజామున బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి కర్నూలు నుంచి యాగంటి క్షేత్రానికి పాదయాత్ర బయలుదేరిన అఘోరి కారణంగా కర్నూల్ హైవేలో ట్రాఫిక్ రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు ఓర్వకల్లు నుంచి ప్రత్యేక వాహనంలో యాగంటి క్షేత్రానికి బందోబస్తు మధ్య తీసుకవచ్చారు. అయితే అర్ధరాత్రి సమయం కావటంతో రాత్రి క్షేత్రంలో బస చేసిన ఆమె శనివారం తెల్లవారుజామున ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం ప్రచారంలో భాగంగా దక్షిణ భారతంలో శైవ క్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు తెలిపారు. యాగంటి క్షేత్రానికి రాక సందర్భంగా బనగానపల్లె పోలీసులు బందోబస్తు చేశారు.

కార్యకర్తలందరూ సభ్యత్వం తీసుకోవాలి

విశాలాంధ్ర – చాగలమర్రి : ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష తెలిపారు. శని వారం మల్లెంవీధిలో టీడీపీ ఇన్చార్జి మల్లెం మురళికృష్ణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్సర్ బాష మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదుకు రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తోందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెట్టి నాగరాజు, మల్లెం లక్ష్మినారాయణ, నరసింహులు, శంకర్, విష్ణునారాయణ, సుబ్రమాణ్యం, శ్రీనివాసులు, మల్లెం రమేష్, గఫార్, అజీం,ర మేష్, మధు, శ్రీహరి, బషీర్, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని వినాయక నగర్‌లో నివాసముంటున్న వైసీపీ రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ఇటీవలే హైదరాబాద్‌లోని వైద్యశాలలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోహెల్,వైసీపీ నాయకులు తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, జగదీశ్వరరెడ్డి, శేషురమేష్, మనోహర్ రెడ్డి, ఖాదర్ బాష, మద్దూరు దస్తగిరి, వలీసాగారి షరీఫ్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శైలజ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో శనివారం రోజున ఏర్పాటు చేసిన న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శైలజ పాల్గొని మాట్లాడుతూ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ చిరంజీవి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – చాగలమర్రి: ప్రత్యేక ఓటర్ నమోదు కార్య క్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సత్తార్ కోరారు. చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 52 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు, మార్పులు సవరణకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు. ఈ నెల 10వ తేదిన కూడా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నూతన ఓటరుగా నమోదుకు ఫామ్–6, అక్టోబర్ 29న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం–7, సవరణలకు ఫారం – 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తూ చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ప్రజలు. కార్యక్రమంలో విఆర్‌ఓలు ఇమాం బాష, వెంకటరామిరెడ్డి, సాయి, బిఎల్‌ఓలు ప్రసన్న, పర్వీన్, ధరణి, మనోజ్, నరేష్‌రెడ్డి, బాషలు పాల్గొన్నారు.

బొబ్బదాల వ్యాధితో గొర్రెలు మృతి

విశాలాంధ్ర – చాగల మర్రి : మండలంలోని కేపీతాండా గ్రామంలో గత మూడు రోజులుగా బొబ్బదాల వ్యాధి అధికమై దాదాపు వంద గొర్రెలు చెందాయని గిరిజన రైతులు వాపోయారు. గ్రామానికి చెందిన శంకరానాయక్ 10 గొర్రెలు, శ్రీరామ్నాయక్ 20 గొర్రెలు, పిచ్చన్ననాయకకు చెందిన 30గొర్రెలు, ఇతరులవి 40 గొర్రెలు మృతి చెందాయని వాపోయారు. విషయం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ ఏడీ వరప్రసాదు శనివారం గ్రామానికి చేరుకుని మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో బొబ్బదాల వ్యాధి ప్రబలి గొర్రెలు మృతి చెందుతున్నాయని, ఉన్నతాధికారులతో చర్చించి వ్యాక్సిన్లను తెప్పించి వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపడతామని వివరించారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర – వెలుగోడు : కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శని వారం ఆయన స్తూపం, కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ భూమి, భుక్తి, దేశ విముక్తికై దున్నేవాడికే భూమి నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటాల్లో వేలాదిమంది వీరులు అమరులయ్యారు. అంతేకాకుండా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చూపిన ప్రతిఘటన పోరాటాలలో పోలీసు బూటకపు ఎదురుకాల్పుల్లో కొందరు అనారోగ్యంతో కొందరు అమరులయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నాయకులు ఖాజాముద్దీన్. ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.అరుణ్ కుమార్, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డులు సాధించిన సత్య ప్రకాష్

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలోని కస్బా పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొమ్మలపాటి సత్య ప్రకాష్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. దీనికోసం వీరు ఎంతో కష్టపడి వారి కలను నెరవేర్చుకున్నారు. భార్యా భర్తలు కలసి యనకండ్ల గ్రామంలో నాలుగేళ్లు కలిసి పనిచేశారు. విద్యార్థుల అభ్యసనాభివృద్ధికొరకునిరంతరము పాటుపడేవారు. పాఠశాలలో టీచర్ల కొరతను అధికమించుట కొరకు విద్యా వాలంటీరును ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేశారు. సామాజిక చైతన్యంలో భాగంగా మట్కా జీవితాలను నాశనం చేస్తుందని చైతన్య ర్యాలీని నిర్వహించారు. పర్యావరణపరిరక్షణ కొరకు చేతి సంచులు వాడాలని, నీటిని పొదుపుగా వాడాలని, ఇంకుడు గుంతలు తవ్వి నీటిని విడిచిపెట్టాలని సుజలాం–సుఫలం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు, మధ్యాహ్నం భోజనానికి కంచాలు, గ్లాసులు దాతల నుండి సేకరించారు. దీని ఫలితంగా విద్యాశాఖ వారు వీరిరువురికి జిల్లా,రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డులను బహుకరించి విద్యాశాఖ వారిని సత్కరించారు.

అధ్యక్ష, కార్యదర్శులుగా నియామకం

విశాలాంధ్ర – బనగానపల్లె: మండలం ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర ప్రశాంతును జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శి ప్రతాప్, ధనంజయ్‌లు నియమించారు. మండల కమిటీ సమావేశం బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలేజ్ హాస్టల్ నందు నిర్వహించారు. సమావేశం అనంతరం బనగానపల్లె మండల అధ్యక్ష కార్యదర్శులుగా మహేంద్ర ప్రశాంత్‌లతో పాటు 9 మంది విద్యార్థి నాయకులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామిలు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శనం చేసుకున్న ఎంపీ

విశాలాంధ్ర – నంద్యాల : శ్రీశైలంలో కార్తీక దీపాలు వెలిగించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మల్లన్నను దర్శనం చేసుకున్నారు. జిల్లా అభివృద్ధి చెందేలా దీవించాలని శ్రీశైలం శనగల బసవన్న చెవిలో చెప్పానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో శని వారం తెల్లవారుజామున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్తీక మాసం కావడంతో ఎంపీ శబరి శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీశైలంలోని శనగల బసవన్న చెవిలో తమ కోరికలు తెలుపుకుంటే నెరవేరుతాయన్న నమ్మకంతో జిల్లా సమగ్రాభివృద్ధి చెందేలా దీవించాలని శనగల బసవన్న చెవిలో ఎంపీ శబరి చెప్పుకున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో శేష వస్త్రంతో సన్మానం చేసి, స్వామి అమ్మవార్ల పటం, అభిషేకం చేసి ఆశీర్వదించారు.

ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : మండలంలోని 77 పోలింగ్ స్టేషన్ల పరిధిలో శనివారం ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పి.చింతకుంట్ల, దేవరాయపురం, జి.జంబులదిన్నె, గుబగుండం, ఎస్.లింగందిన్నె తదితర పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. బిఎల్ఓలు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటు నమోదు చేయాలని చనిపోయిన ఓటర్ల వివరాలను పరిశీలించి వారి ఓట్లను తొలగించాలని ఆదేశించారు. సూపర్వైజర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని బిఎల్ఓలకు సూచించారు. నియోజకవర్గంలో 298 పోలింగ్ స్టేషన్లు ఉండగా ఫారం– 6కు సంబంధించి 85, ఫారం– 7 కు సంబంధించి 28, ఫారం–8కి సంబంధించి 41 కలిసి మొత్తం 154 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈనెల 10న ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఓటు హక్కు లేని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర – కోవెలకుంట్ల: వరస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరి దొంగలను వారి అరెస్టు చేసి సుమారు వారి వద్ద నుండి బంగారం, ఎల్ఈడి టీవీలు, నగదు స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు సి.ఐ హనుమంతు నాయక్ తెలిపారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచారు. ఈ సందర్భంగా సీఐ హనుమంతు నాయక్ మాట్లాడుతూ కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామానికి చెందిన శ్రీరాముల విజయ్ కుమార్, శ్రీరాముల మౌలాలి ఈ ఇద్దరు వ్యక్తులు కంప మల్ల గ్రామంలో ఇంటికి తాళం వేసి పొలం పని కూలీలకు పోయిన వారి ఇంటి దగ్గరకు వెళ్లి పట్టపగలే వారి ఇండ్లకు తాళాలు పగలగొట్టి వాళ్ల ఇళ్లల్లో ఉన్న బంగారు, నగదు తీసుకెళ్లేవారు. సుమారు ఇలాగే నాలుగు ఇండ్లకు తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారు. క్రిష్టిపాడు గ్రామంలో రెండు ఇండ్లకు తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు సీఐ హనుమంతు నాయక్ తెలిపారు. దొంగతనం చేసిన వారిద్దరి వద్దనుండి 3.5 తులాల బంగారం, 65 వేల నగదు, ఎల్ఈడి టీవీలను రికవరీ చేసినట్లుసిఐ హనుమంతు నాయక్, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. వారిద్దరిని శనివారం కోర్టుకు హాజరపరిచారు. దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ హనుమంతు నాయక్, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి పోలీస్ సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా అభినందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 10, నవంబర్ 2024

బోరుగడ్డ అనిల్‌ను విచారిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నేతలు లోకేల్, చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, ఆపార్టీల నాయకులపై ఒంటికాలుపై వచ్చిన వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌కుమార్‌ను కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో పోలీసులు విచారణ జరుపుతు న్నారు. బోరుగడ్డ అనిల్‌కుమార్ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశిస్తే ఏమైనా చేస్తానని ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న బోరుగడ్డ అనిల్‌కుమార్‌ను గుంటూరు పోలీసులు అరెస్టు చేసి కోర్టులు హాజరు పరచగా రిమాండ్ విధించిన విషయం విధితమే. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న బోరుగడ్డను కర్నూలు మూడవపట్టణ పోలీసుస్టేషన్‌లో ఒక పీటీ వారెంటు ఉండటంతో శుక్రవారం రాత్రి అనిల్‌ను కోర్టు అనుమతి మేరకు కర్నూలుకు తరలించారు. కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆయనను మూడు రోజులు విచారిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బోరుగడ్డపై 22 కేసులు నమోదు ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉండటంతో కోర్టు అనుమతి తీసుకుని కర్నూలుకు తరలించడం జరిగిందని, విచారణ అనంతరం మరలా రాజమండ్రికి తీసుకుపోవడం జరుగుతుందన్నారు. విచారణలో ఆయన చెప్పిన విషయాలు కోర్టుకు తెలియ చేయడం జరుగుతుందన్నారు. అందువలన మీడియాకు ఎలాంటి సమాచారం అందించలేమన్నారు.

గూడులేని నిరుపేదలకు తక్షణమే ఇల్లు స్థలాలిచ్చి ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచితే పోరు బాట తప్పదని, భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శిలి బి.గిడ్డయ్య తెలిపారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో ఎమ్మినూర్ నియోజకవర్గ సమితి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి మండల సీపీఐ మండల కార్యదర్శి బీటీ చిన్నన్న అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లిభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూలి గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాలలో 1 1/2 సెంట్లు పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ప్రజలకు ఏమాత్రం సరిపోవని పైగా ఊర్లకు దూరంగా ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగిందని, తక్షణమే వాగ్దానాన్ని అమలు చేసి ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి 4 లక్షలు చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందని,ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుమో కంకర, తదితర సామాగ్రి ధరలు పెరిగిన రిత్యా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలకు పెంచి గృహ నిర్మాణం మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 18న ఇంటి స్థలాల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి గ్రామ,వార్డు సచివాలయాలలో అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ నందవరం మండల కార్యదర్శి గిడ్డయ్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్, సిపిఐ సీనియర్ నాయకులు కెసి జబ్బర్,విరుపాక్షి నాయుడు, బీపీ వెంకటేష్ నాయుడు, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఈరమ్మ, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మగురుడు, ప్రజా సంఘాల నాయకులు శాంతప్ప, కాజా, మల్లికార్జున గౌడ్, నరసింహులు, నియోజకవర్గ సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అసభ్య పోస్టింగ్‌లను నియంత్రించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సోషల్ మీడియాలో అసభ్య పోస్టింగ్‌లను నియంత్రించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి కోరారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బిందు మాధవ్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలతో అసభ్య పోస్ట్‌లు పెడుతున్నారన్నారు. అసభ్య పోస్టింగ్‌లు ఎవరు పెట్టినా పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారని తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో మేయర్ బీవై రామయ్య, పత్తి కొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, కోడుమూరు ఇంచార్జ్ సతీష్, వైసీపీ వున్నారు.

ఎమ్మిగనూరు పట్టణ సీఐని బదిలీ చేయొద్దు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణ సిఐ రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా, ఎవరితో ఎక్కువగా మాట్లాడకుండా ప్రజల సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా నిజాయితీగా పనిచేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నమని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న అన్నారు. అలాంటి సీఐ ప్రజలకు నిజంగానే ఒక నాలుగవ సింహం వచ్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేసేలోపు బదిలీ చేయడం చాలా బాధాకరమన్నారు. నీతి, నిజాయితీ గల పట్టణ సీఐను బదిలీ పంపితే సహించమని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

చేతిపంపుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని తారాపురం గ్రామంలో చెడిపోయిన చేతిపంపుకు శనివారం మెకానిక్ పౌలయ్య స్థానికుల సహాయంతో చేతి పంపులకు మరమ్మతులు చేశారు. చేతి పంపులోని పైపులు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. చేతి పంపుల ద్వారా నీళ్లు రావడంతో చుట్టూ పక్కల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి నుండి అన్ని క్రయవిక్రయాలు జరుగును

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు: ఈ నెల 11, సోమవారం నుండి కర్నూలు మార్కెట్ యార్డ్ నందు ప్రతిరోజు అన్ని రకముల పంట ఉత్పత్తులు క్రయవిక్రయాలు జరుగుతాయని మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి ఆర్ విజయలక్ష్మి శనివారం ప్రకటనలో తెలిపారు. ఉల్లిగడ్డలు జంబో షెడ్డునందు, కందుల షెడ్డు ఏసీ షెడ్లో నందు మాత్రమే దించుకొనవలెనని తెలిపారు. రైతులు తమ పంట ఉత్ప త్తులను గ్రేడింగ్ చేసుకొని వచ్చిన యెడల మార్కెట్ యార్డ్ నందు మంచి ధర లభించునని అన్నారు.

ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - సి.బెళగల్ : 18 ఏళ్ళు పూర్తయిన యువతి, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి. శని వారం మండల కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించి పోలింగ్ కేంద్రాలలో బీఎల్‌ఓలు నమోదు కార్యక్రమం పరిశీలించారు.

నేత్రదానంతో ఇద్దరికి కంటి వెలుగునిచ్చిన రెడ్డి..

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూల్ నగరంలోని రాజేంద్రనగర్ చెందిన ఎం.రామేశ్వర్ రెడ్డి తన మరణానంతరం రెండు నిండు ప్రాణాలకు నేత్రదానం చేశారు. శుక్రవారం మరణించిన తర్వాత తమ కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులందరిని మానవతా సంస్థ కన్వీనర్ మనోహర్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లా డుతూ చనిపోయిన 15 నిమిషాల లోపల విషయం తెలుసుకొని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి మోడరన్ ఐ హాస్పిటల్ వారికి సమాచారం ఇవ్వగా, వారు స్పందించి జరగాల్సిన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. అనంతరం మానవతా సంస్థ వారు బాడీ ఫ్రీజర్ బాక్స్, శాంతిరథం ఏర్పాటు చేసి అంత్యక్రియలకు సహకరించామన్నారు. మానవతా సేవా సంస్థ కమిటీ చైర్మన్ జి.యుగంధర్ రెడ్డి, న్యాయవాది నాగమల్లేశ్వర్ రెడ్డి, ఆత్మీయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, పట్టణ కార్యదర్శి నాగేళ్ల పాల్గొన్నారు.

రెండో విడత జిల్లాకు మూడు పదవులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత నామినేటెడ్ పోస్టులను రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేశారు. రెండవ విడత నామినేటెడ్ పోస్టుల విడుదలలో కర్నూలు జిల్లాకు రెండు పోస్టులు దక్కాయి. టీడీపీ రాష్ట్ర ప్రదన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లకు రెండవ సారి కుడా చైర్మెన్ పదవి వరించింది. ఆలూరు నియోజకవర్గం నేత కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడు కుమార్తె ఆస్పరి మాజీ జడ్పీటీసీ బొజ్జమ్మకు రాష్ట్ర వాల్మీకీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఆదోనికి చెందిన దేవేంద్రప్పకు వరించింది. చాలా మంది నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మొదటి విడత మూడు పదవులు వరించగా, రెండవ విడత కూడా మరో మూడు పదవులు వరించాయి. దీంతో ఆశావహులు చాలా మంది పదవుల కోసం ఎదురు చూస్తున్నారు.

ఓటర్‌గా నమోదు చేసుకోండి..

విశాలాంధ్ర- చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం యువతీ, యువకుల కొరకు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలం ఇన్చార్జ్ తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నందు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఇన్చార్జి తహశీల్దార్ అహ్మద్ తెలియ జేశారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా నేమకల్లు గ్రామమునందు ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణ

విశాలాంధ్ర -దేవనకొండ : మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లోయురేనియం తవ్వకాలపై భవిష్యత్తులో ఐక్య కార్యాచరణ చేపట్టాలని అవసరమైన మేర ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేయాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ప్రజా ప్రతినిధుల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. మండలంలో భవిష్యత్తులో ప్రభుత్వం యురేనియం తవ్వకాలపై ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ప్రజాప్రతినిధులు ఐక్యంగా ప్రతిఘటిస్తామని, దేవన కొండలోని ముగితాత ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సిపిఐ మండల కార్యదర్శి నరసారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు మాలిక్ బాష, ఆకుల వీరేష్, నెల్లిబండ మల్లికార్జున, జనసేన పార్టీ నాయకులు మహానంది, ఆంథోని, కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి మహేంద్ర నాయుడు, మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు జరపడం లేదని పత్రికా ప్రకటన చేశారని, ప్రజల్లో భయాందోళనలు ఇంకా తొలగిపోలేదని, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు యురేనియం తవ్వకాలపై స్పష్టంగా ఫారెస్ట్‌లో తవ్వకాలు చేపట్టడం లేదని ప్రకటించాలని వారు కోరారు. ఇప్పటికీ ప్రజల్లో తీవ్ర భయాందోళనలు ఉన్నాయని, ప్రభుత్వ పెద్దలు గమనించాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని బట్టి రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ఉద్యమం ఉంటుందని, భవిష్యత్తులో ఏ తరహా ఉద్యమైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఐక్య కార్యాచరణ చేపడతామని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు యూసుఫ్ బాబాష, అశోక్, సిపిఐ నాయకులు కృష్ణ, భాస్కర్, మధు, రవి కాంగ్రెస్, జనసేన పార్టీల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపుల నిర్వహణ

▶ కేటాయించిన మద్యం షాపులకు సీరియల్ నెంబరు లేదు, పేరు లేదు
▶ పట్టణ నడిబొడ్డులో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలకు సమీపంలో మద్యం షాపు ఏర్పాటు
▶ ఎక్సైజ్ అధికారులు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కు ▶ విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులు మద్యం షాపులు నిర్వహిస్తున్నారు. పట్టణ నడిబొడ్డులో ప్రముఖ దేవాలయాలకు సమీపంలో యదేచ్ఛగా మద్యం షాపు నిర్వహిస్తుండడంతో, మందుబాబులు మద్యం మత్తులో దేవాలయాల గోడలకు మూత్రవిసర్జన చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని నోరు మూపించేందుకు మద్యం షాపు నిర్వాహకుడు దేవాలయాల గోడకు అడ్డుగా బండలు నాటి మద్యం షాపు నిర్వహిస్తున్నాడు. పాత బస్టాండ్ కూడలిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే మార్గంలో మద్యం షాపు నిర్వహించడం వల్ల కళాశాల విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇంత జరిగినా ఎక్సైజ్ అధికారులు తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మద్యం షాపులు కేటాయింపుల్లో భాగంగా పత్తికొండ పట్టణానికి ఐదు మద్యం షాపులు అనుమతులు ఇవ్వగా, ఆదోని రోడ్డులో ఉన్న ఆర్ఎస్ (సీరియల్ నెంబర్ 90) మద్యం షాపు మాత్రమే నిబంధనలను పాటించింది. మిగిలిన నాలుగు మద్యం షాపులు సీరియల్ నెంబర్, మద్యం షాపు పేరు లేకుండానే అనధికారికంగా నిర్వహిస్తున్నారు. మద్యం షాపులను పట్టణానికి దూరంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

దాబాల్లో విచ్చలవిడిగా మద్యం సేవించేందుకు అనుమతి: జిల్లాలో ఎక్కడలేని విధంగా, ఎలాంటి అనుమతులు లేకుండానే పత్తికొండలో విచ్చలవిడిగా దాభాల నిర్వహణ కొనసాగుతోంది. దాబాలకు అందమైన పేర్లు ఫ్యామిలీ రెస్టారెంట్ అని ముద్దుగా పేర్లు పెట్టి నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా దాబాలలో యదేచ్ఛగా మద్యం సేవించేందుకు అనుమతులు ఇవ్వడం, కల్తీ ఆహార పదార్థాలు వడ్డించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి.

పోరాటాలకు సిద్ధం కావాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర -కోడుమూరు: విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామిలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో మండల నాయకులు అల్తాఫ్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామిలు మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117 ను అమలు చేసి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల విలీన పరక్రియకు మొగ్గు చూపడం ద్వారా అనేకమంది 3,4,5వ తరగతుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కోడుమూరు నియోజకవర్గం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిన విషయం తెలిసిన విషయమే, తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కొరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల నూతన కమిటీ ఎన్నిక : అనంతరం మహాసభలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా వీరేంద్ర, కార్యదర్శిగా అల్తాఫ్ బాష, కోశాధికారిగా నరసింహులు, ఉపాధ్యక్షులుగా సిద్దు, కిషోర్, పులికొండ, సహాయ కార్యదర్శులుగా బాల రామాంజనేయులు, మునిస్వామి, వీరాంజనేయులుతోపాటు 11మంది సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 12, 13 తేదీలలో ఆదోనిలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన ముఖ్యుల సమావేశానికి హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధమవుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, మండల కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు మాబాష, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ న్యాయ సేవ దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్‌లో జి.ప్రతిభా దేవి, 4 వ అదనపు జిల్లా జడ్జి, ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవ దినోత్సవం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ యందు జరిగినది. ఎం.వెంకట హరినాథ్ పెర్మనెంట్ లోకదాలత్ చైర్మన్, బి.కృష్ణమూర్తి ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్, ట్రైనీ న్యాయమూర్తులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలు, న్యాయవాదులు, మధ్యవర్తులు, లా స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఐదో వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూల్ హోటల్, బేకరీ వర్కర్స్ యూనియన్ 5 వార్షికోత్సవంను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. వనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో జి.పురుషోత్తం అధ్యక్షతన జరిగింది సమావేశంలో వార్షికోత్సవం కరపత్రాలను మునెప్ప విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప హాజరై వారు ప్రసంగిస్తూ హోటల్లో బేకరీలో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సంఘ నిర్మాణం పెరుగుదల కొరకు యూనియన్ నాయకులు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హోటల్, బేకరీ, రెస్టారెంట్, డాబాలలో పనిచేసే కార్మికుల భద్రత కొరకు సంక్షేమ చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి హోటల్ కార్మికులకు నెలసరి వేతనాన్ని అమలు చేయాలని,వారానికి ఒకరోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి ఈఎస్ఐ ,పిఎఫ్ అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ అదనపు పని కాలం జీతం అదనంగా ఇవ్వాలన్నారు. ఈనెల నవంబర్ 19న కర్నూల్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరుగు 5వ వార్షికోత్సవంలో చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందించాలని వారు సూచించారు. ఈ 5వ వార్షికోత్సవ సభలకు హోటల్, బేకరీ కార్మికులు, ఆహ్వానితులు సహకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్య దర్శులు బి.వెంకటేష్, జి.చంద్రశేఖర్ ఏఐటీ యూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి,హోటల్ కార్మికులు సెక్రెటరీ టి.రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ జె.ఆనంద్ బాబు, అబ్దుల్ వహాబ్, అయ్యన్న, అరుణ్ ఏసేపు బిల్డింగ్ యూనియన్ కార్యదర్శి రెహమాన్ నల్లన్న, రాము, ఈశ్వర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

11న రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాలు చేయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 11 ఏపీ రైతుసంఘం ఆద్వర్యంలో చేపట్టిన ధర్నాలను జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్‌లు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలలోభాగంగా ఇచ్చిన అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతు పెట్టుబడులకు ఇస్తానన్న 20వేల రూపాయలు ఖరీఫ్, రబీసీజన్ ప్రారంభమైనా ఇంత వరకు వారి అకౌంట్‌లో జమ చేయాలేదన్నారు. వ్యవసాయం సంక్షోభంలో పడింది రైతులు వ్యవసాయం గిట్టుబాటు అప్పుల ఊబీలో కురుకుపోయారన్నారు. బ్యాంకులలో సకాలంలో రుణాలు అందక సబ్సిడీ ఎరువులు విత్తనాలు అందక పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందుల్లో పడుతున్నా రన్నారు. ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ కాల యాపన చేస్తున్నది అందుకే ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే వెంటనే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద రూ.20 వేల జమ చేయాలన్నారు. ప్రభుత్వం వత్తిడి పెంచేందుకు ఈనెల 11న జరిగే రాష్ట్ర వ్యాప్త ఆందోళననున జయప్రదం చేయాలని కోరారు.

ఒలంపియాడ్‌లో ప్రతిభ విధ్యార్థులు

విశాలాంధ్ర - కర్నూలు రూరల్ : యూనిఫైడ్ సైబర్ ఒలంపియాడ్ - 2024 పరీక్ష ఫలితాలలో కేశవరెడ్డి స్కూల్, వెంకటరమణ కాలనీ విద్యార్థులు ఐమాన్ బత్తుల్ 8 స్పార్క్ ఆలిండియా 3వ ర్యాంకు, పియూష్ రామ్ 7 స్పార్క్ ఆలిండియా 6వ ర్యాంకు, ఎస్.నాగ తన్మయి 6 స్పార్క్ 29 వ ర్యాంకు, ఎస్.మురారి 6కే స్మార్ట్ 82వ ర్యాంకు, పి.ముదాశిర్ అహమ్మద్ 6కే స్పార్క్ 94వ ర్యాంకులతో పాటు అనేక ర్యాంకులు జాతీయ స్థాయిలో సాధించి ప్రతిభ కనబరచినట్లు కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.కేశవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ తమ విధ్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి అత్యున్నత ప్రతిభను కనబరుస్తు న్నారన్నారు. పాఠ్యాంశాలతో పాటు, రాష్ట్ర, జాతీయ పోటీ పరీక్షలకు తర్ఫీదునిస్తూ, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఉత్తమ ర్యాంకులను సాధింపజేయటం తమ విద్యాసంస్థల ప్రత్యేకత అన్నారు.

ఖాజీ అమతుర్ రహీంకు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలోని ఉర్దూ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టుగా పని చేస్తున్న డాక్టర్ ఖాజి అమతుర్ రహీం రాష్ట్ర ఉర్దూ అకా డమీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈమె గత ఎనిమిదేళ్లుగా ఉర్దూ యూనివర్సిటీ లో ఉర్దూ అధ్యాపకురాలుగా సేవలను అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఈమె 7 పుస్తకాలు రచించ డంతో పాటు 11 పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఈ నెల 11వ తేదిన విజయవాడలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకుంటారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి. ఎస్.షావలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ బూతులు తనిఖీ

విశాలాంధ్ర - నందవరం : మండల పరిధిలోని పెద్ద కొత్తిలి, నాగల దిన్నె, ముగతి గ్రామాల్లోని పోలింగ్ బూతులని తహసీల్దార్ కే శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఎన్నికల క్యాంపె నింగ్ నిర్వహించడం జరిగిందనన్నారు. ఓటుకు సంబంధించి సమస్యలుంటే బిఎల్‌ఓను సంప్రందిం చాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ జర్మీయా, బీఎల్‌ఓలు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: యువతతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓట రుగా నమోదు చేసు కోవాలని నగరపాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు నమోదు, సవరణలు, తొలగింపునకు సంబంధించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. దామోదరం సంజీవయ్య స్కూల్, టౌన్ మోడల్ స్కూల్, మాంటిస్సోరి స్కూల్, చెట్టుకింద బడి, వడ్డేగిరి, ఏ.క్యాంపు తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను కమిషనర్ పరిశీలించారు. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు ఉంటాయని, ప్రజలందరూ వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

సెపక్ తక్రా రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి సెపక్ తక్రా క్రీడలను ప్రిన్సిపాల్ బలరాం అధ్యక్షతన జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యదర్శి గిడ్డయ్య, అబ్జర్వర్ రమేష్‌లు శనివారం గౌరవ వందనంతో ఘనంగా ప్రారంభం చేశారు. మండల టీడీపీ నాయకులు ధనుంజయ, మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, పాఠశాల చైర్మన్ రాజాలరామమోహన్ రెడ్డి, గోవింద్, ఫిజకల్ డైరెక్టర్ రఘునాథ్, వలి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు. బెళగల్‌లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం హర్షనీయమన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - ఆదోని క్రైం : పట్టణంలోని ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని శనివారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భంద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా, తాగు నీటి వసతి, వసతి గృహంలో మౌలిక సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దగ్గరికి వచ్చి సమస్యలను తెలుపవచ్చు అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సబ్ కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు కార్యక్రమాన్ని వినియోగించుకోండి

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని నియోజకవర్గం లోని ప్రజలు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదోని - 146 ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శనివారం ఆదోని నియోజకవర్గంలోని పట్టణంలో ఆర్ట్స్ కళాశాల లోని పోలింగ్ కేందం, సాయి కళాశాలలోని పోలింగ్ కేంద్రం, ఎస్సీ హాస్టల్ లోని పోలింగ్ కేంద్రం, మదిరే గ్రామంలోని పోలింగ్ కేంద్రం పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆదోని ఎన్నికల అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గం ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

యురేనియం తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర -దేవనకొండ : మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బస్తిపాడు రామకృష్ణా రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణారెడ్డి, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి నాగన్న, ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సుంకన్న, రాయలసీమ విద్యావంతుల వేదిక కో కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పిడబ్ల్యు జిల్లా నాయకులు శ్రీనివాస్ రావు, కల్లూరు హంద్రీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు యస్‌డిపిఐ చాంద్‌బాష, ప్రజా పరిరక్షణ సమితి రవికుమార్ మరియు కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు రైతులు, పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ యురేనియం నిక్షేపాలు వెలికి తీయడం వల్ల ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలు వ్యవసాయ రంగం క్షీణించిపోతుందన్నారు. వాతావరణం, నీరు కలుషితమైపోతుందని, జీవించడానికి పరిస్థితులు భిన్నంగా ఉంటాయన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు, ప్రజా ప్రయోజనాల కొరకు ప్రజాసంఘాల ఐక్యవేదిక ద్వారా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ నెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యురేనియం తవ్వకాల అనుమతులు రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన ప్రకటన చేయాలని ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యతోనే సమాజ మార్పుకు నాంది : జేసీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరం లోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూని వర్సిటీ 8వ వ్యవ స్థపాక దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. స్థానిక యూని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి. నవ్య మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉర్దూ భాషా అభివృద్ధి కోసం కర్నూలులో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని స్థాపిం చడం జరిగింద న్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ లో డిగ్రీ, పీజీ కోర్సులను నిర్వహిస్తున్నారు అందులో బాలికలు అధిక సంఖ్యలో విద్యను అభ్యసిం చడం శుభ పరిణామం అన్నారు. యూనివ ర్సిటీ అధికారులు విద్యార్థినీలకు ఒక భద్రత భావాన్ని కల్పిస్తుండటంతో వారిలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగి ందన్నారు. యూని వర్సిటీ పాలక మండలి జి. ఎండి. ఇబ్రహీం, నవీద్ మాట్లా డుతూ యూనివర్సిటీ అభివృద్ధి కోసం తమ వంతు ఆర్థిక సహకారాన్ని అంది స్తామన్నారు. ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి.ఎస్.షావలి ఖాన్ మాట్లాడుతూ ఓర్వకల్‌లో యూనివర్సిటీ నిర్మాణానికి సంబందించిన అప్రోచ్ రోడ్ కు కావాల్సిన భూ స్థల సేకరణ జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో తుది దశలో ఉందన్నారు. అది పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఆగిపోయిన యూనివర్సిటీ నిర్మాణ పనులకు పెండింగ్ లో రూ.29 కోట్ల నిధుల విడుదలకు ఉన్నత విద్యా శాఖకు ప్రతి పాదనలు పంపించా మన్నారు. కార్పొరేట్ సంస్థలు, ఎం.పి. లాడ్స్ నిధుల సహకారం తొడవుతే యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. చివరిగా యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారుల జబ్బులపై నిర్లక్ష్యం చేయవద్దు

విశాలాంధ్ర - కర్నూలు : పసిపిల్లల నుండి చిన్నారుల వరకు వారికి వచ్చిన జబ్బులపై, ఇతర సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదు. వారికి సకాలంలో టీకాలు వేయించడం ద్వారా కావాల్సిన వ్యాధి నిరోధక శక్తిని పొందగలుగుతారు. చిన్న పిల్లల్లో టీకాలు చాలా కీలకమైన పాత్ర వహిస్తాయి. రోగనిరోధక శక్తి పెంచడానికి ఈ టీకాలు చాలా ఉపయోగపడుతాయని కిమ్స్ వైద్యశాల కన్సల్టెంట్ డాక్టర్ హెచ్‌ఏ నవీద్ తెలిపారు. శనివారం స్థానికంగా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ టీకాల మీద ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని టీకాలు వేయడం ద్వారా చిన్నపిల్లలు బలహీనపడుతారని, వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే అను మానాలు ఉన్నాయన్నారు. టీకాలు వేయడం ద్వారా చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పోలియో, ఇతర అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. ప్రజల్లో ఈ టీకాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన వరల్డ్ ఇమ్యునైజేషన్ డే ని నిర్వహిస్తారని తెలిపారు.

అధ్యక్ష, కార్యదర్శులుగా నియామకం

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్య దర్శులు మహేంద్ర ప్రశాంతును జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శి ప్రతాప్, ధనంజయ్‌లు నియమించారు. మండల కమిటీ సమావేశం బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలేజ్ హాస్టల్ నందు నిర్వహించారు. సమావేశం అనంతరం బనగానపల్లె మండల అధ్యక్ష కార్యదర్శులుగా మహేంద్ర ప్రశాంత్‌లతో పాటు 9 మంది విద్యార్థి నాయకులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష కార్యద ర్శులు మహేంద్ర, ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధి కారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామిలు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శనం చేసుకున్న ఎంపీ

విశాలాంధ్ర - నంద్యాల : శ్రీశైలంలో కార్తీక దీపాలు వెలిగించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మల్లన్నను దర్శనం చేసుకున్నారు. జిల్లా అభి వృద్ధి చెందేలా దీవించాలని శ్రీశైలం శనగల బసవన్న చెవిలో చెప్పానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో శని వారం తెల్లవారుజామున నంద్యాల పార్ల మెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్తీక మాసం కావడంతో ఎంపీ శబరి శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకు న్నారు. శ్రీశైలంలోని శనగల బసవన్న చెవిలో తమ కోరికలు తెలుపు కుంటే నెరవేరుతాయన్న నమ్మకంతో జిల్లా సమగ్రాభివృద్ధి చెందేలా దీవించాలని శనగల బసవన్న చెవిలో ఎంపీ శబరి చెప్పుకున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో శేష వస్త్రంతో సన్మానం చేసి, స్వామి అమ్మవార్ల పటం, అభిషేకం చేసి ఆశీర్వదించారు.

ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని 77 పోలింగ్ స్టేషన్ల పరిధిలో శనివారం ప్రత్యేక ఓటర్ల నమోదు కార్య క్రమం జరి గింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పి.చింతకుంట్ల, దేవరాయపురం, జి.జంబులదిన్నె, గుబగుండం, ఎస్.లింగందిన్నె తదితర పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. బిఎల్‌ఓలు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటు నమోదు చేయా లని చనిపోయిన ఓటర్ల వివరాలను పరిశీలించి వారి ఓట్లను తొల గించాలని ఆదేశించారు. సూపర్వైజర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని బిఎల్‌ఓలకు సూచించారు. నియోజ కవర్గంలో 298 పోలింగ్ స్టేషన్లు ఉండగా ఫారం- 6కు సంబంధించి 85, ఫారం- 7 కు సంబంధించి 28, ఫారం-8కి సంబంధించి 41 కలిసి మొత్తం 154 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈనెల 10న ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఓటు హక్కు లేని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: వరస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరి దొంగలను వారి అరెస్టు చేసి సుమారు వారి వద్ద నుండి బంగారం, ఎల్‌ఈడి టీవీలు, నగదు స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్టు సి.ఐ హనుమంతు నాయక్ తెలిపారు.శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచారు. ఈ సందర్భంగా సీఐ హనుమంతు నాయక్ మాట్లాడుతూ కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామానికి చెందిన శ్రీరాముల విజయ్ కుమార్, శ్రీరాముల మౌలాలి ఈ ఇద్దరు వ్యక్తులు కంప మల్ల గ్రామంలో ఇంటికి తాళం వేసి పొలం పని కూలీలకు పోయిన వారి ఇంటి దగ్గరకు వెళ్లి పట్టపగలే వారి ఇండ్లకు తాళాలు పగలగొట్టి వాళ్ల ఇళ్లల్లో ఉన్న బంగారు, నగదు తీసుకెళ్లేవారు. సుమారు ఇలాగే నాలుగు ఇండ్లకు తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారు. క్రిష్టిపాడు గ్రామంలో రెండు ఇండ్లకు తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు సీఐ హనుమంతు నాయక్ తెలిపారు. దొంగతనం చేసిన వారిద్దరి వద్దనుండి 3.5 తురాల బంగారం, 65 వేల నగదు, ఎల్‌ఈడి టీవీలను రికవరీ చేసినట్లుసిఐ హనుమంతు నాయక్, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. వారిద్దరిని శనివారం కోర్టుకు హాజరపరిచారు. దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ హనుమంతు నాయక్, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి పోలీస్ సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా అభినందించారు.

11న జరిగే ధర్నాలు చేయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 11 ఏపీ రైతుసంఘం ఆద్వర్యంలో చేపట్టిన ధర్నాలను జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాధం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్‌లు ఒక ప్రకట నలో శనివారం తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలలోభాగంగా ఇచ్చిన అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతు పెట్టుబడులకు ఇస్తానన్న 20వేల రూపాయలు ఖరీఫ్, రబీసీజన్ ప్రారంభమైనా ఇంత వరకు వారి అకౌంట్‌లో జమ చేయాలేదన్నారు. వ్యవసాయం సంక్షోభంలో పడింది రైతులు వ్యవ సాయం గిట్టుబాటు అప్పుల ఊబీలో కురుకుపోయారన్నారు. బ్యాంకు లలో సకాలంలో రుణాలు అందక సబ్సిడీ ఎరువులు విత్తనాలు అందక పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందుల్లో పడుతున్నా రన్నారు. ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ కాల యాపన చేస్తున్నది అందుకే ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే వెంటనే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద రూ.20 వేల జమ చేయాలన్నారు. ప్రభుత్వం వత్తిడి పెంచేందుకు ఈనెల 11న జరిగే రాష్ట్ర వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని కోరారు.

పోరాటాలకు సిద్ధం కావాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర -కోడుమూరు: విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై విద్యార్థులు ఉద్య మాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామిలు పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక ఏఐటీ యూసీ కార్యాలయంలో మండల నాయకులు అల్తాఫ్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామిలు మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 117 ను అమలు చేసి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల విలీన పరక్రియకు మొగ్గు చూపడం ద్వారా అనేకమంది 3,4,5వ తరగతుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కోడుమూరు నియోజకవర్గం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిన విషయం తెలిసిన విషయమే, తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కొరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల నూతన కమిటీ ఎన్నిక : అనంతరం మహాసభలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా వీరేంద్ర, కార్యదర్శిగా అల్తాఫ్ బాష, కోశాధికారిగా నరసింహులు, ఉపాధ్యక్షులుగా సిద్ధు, కిషోర్, పులికొండ, సహాయ కార్యదర్శులుగా బాల రామాంజనేయులు, మునిస్వామి, వీరాంజనేయులుతోపాటు 11మంది సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 12, 13 తేదీలలో ఆదోనిలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన ముఖ్యుల సమావేశానికి హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధమ వుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, మండల కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు మాబాష, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ న్యాయ సేవ దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్‌లో జి.ప్రతిభా దేవి, 4 వ అదనపు జిల్లా జడ్జి, ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఛైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవ దినోత్సవం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ యందు జరిగినది. ఎం.వెంకట హరినాథ్ పెర్మనెంట్ లోకదాలత్ ఛైర్మన్, బి.కృష్ణమూర్తి ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్, ట్రైనీ న్యాయమూర్తులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలు, న్యాయవాదులు, మధ్యవర్తులు, లా స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఐదో వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూల్ హొటల్, బేకరీ వర్కర్స్ యూనియన్ 5 వార్షికోత్సవంను విజయ వంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. వనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో జి.పురుషోత్తం అధ్యక్షతన జరిగింది సమావేశంలో వార్షికోత్సవం కరపత్రాలను మునెప్ప విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప హాజరై వారు ప్రసంగిస్తూ హొటల్లో బేకరీలో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సంఘ నిర్మాణం పెరుగుదల కొరకు యూనియన్ నాయకులు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హొటల్, బేకరీ, రెస్టారెంట్, డాబాలలో పనిచేసే కార్మికుల భద్రత కొరకు సంక్షేమ చట్టం తీసుకు రావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి హొటల్ కార్మికులకు నెలసరి వేతనాన్ని అమలు చేయాలని,వారానికి ఒకరోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి ఈఎస్ఐ ,పిఎఫ్ అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ అదనపు పని కాలం జీతం అదనంగా ఇవ్వా లన్నారు. ఈనెల నవంబర్ 19న కర్నూల్ ఏఐటీ యూసీ జిల్లా కార్యాలయంలో జరుగు 5వ వార్షి కోత్సవంలో చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొ ందించాలని వారు సూచించారు. ఈ 5వ వార్షి కోత్సవ సభలకు హొటల్, బేకరీ కార్మికులు, ఆహ్వా నితులు సహకాలంలో హాజరై విజయవంతం చేయా లన్నారు. ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్య దర్శులు బి.వెంకటేష్, జి.చంద్రశేఖర్ ఏఐటీ యూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి,హొటల్ కార్మికులు సెక్రెటరీ టి.రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ జె.ఆనంద్ బాబు, అబ్దుల్ వహాబ్, అయ్యన్న, అరుణ్ ఏసేపు బిల్డింగ్ యూనియన్ కార్యదర్శి రెహమాన్ నల్లన్న, రాము, ఈశ్వర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణ

విశాలాంధ్ర -దేవనకొండ : మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లోయురేనియం తవ్వకాలపై భవిష్యత్తులో ఐక్య కార్యాచరణ చేపట్టాలని అవసం మైన మేర ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేయా లని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ప్రజా ప్రతినిధుల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. మండలంలో భవిష్యత్తులో ప్రభుత్వం యురేనియం తవ్వకాలపై ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ప్రజాప్రతినిధులు ఐక్యంగా ప్రతిఘటిస్తామని, దేవన కొండలోని ముగితాత ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సిపిఐ మండల కార్యదర్శి నరసారావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు మాలిక్ బాష, ఆకుల వీరేష్, నెల్లిబండ మల్లికార్జున, జనసేన పార్టీ నాయకులు మహానంది, ఆంథోని, కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియో జకవర్గ ఇంచార్జి మహేంద్ర నాయుడు, మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు జరపడం లేదని పత్రికా ప్రకటన చేశారని, ప్రజల్లో భయాందోళనలు ఇంకా తొలగి పోలేదని, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు యురేనియం తవ్వ కాలపై స్పష్టంగా ఫారెస్ట్‌లో తవ్వకాలు చేపట్టడం లేదని ప్రకటించాలని కోరారు. సీపీఎం నాయకులు యూసుఫ్ బాబాష, అశోక్, సిపిఐ నాయకులు కృష్ణ, భాస్కర్, మధు, రవి కాంగ్రెస్, జనసేన పార్టీల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్రతినిధులపై అక్రమ అరెస్టులు తగదు

శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ యుగంధరబాబుకు కాటసాని రాంభూపాల్ రెడ్డితో

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: వైసీపీ సోషల్ మీడియా వారిని పోలీసులు టార్గెట్ చేయడం సరి కాదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీ సోషల్మీడియా ప్రతినిధులపైన పోలీసులు చేపడుతున్న అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మె ల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. పాటు మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్ర పాణిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు సూర్య నారాయణ రెడ్డి, శిల్పా భువనేశ్వర రెడ్డి, రామ లింగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. కాట సాని రాంభూపాల్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్మీడియా ప్రతి నిధులను అక్ర మంగా అరెస్ట్ చేయడం అన్యాయమని, అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ అన్న భేదం లేకుండా పోలీసులు చర్యలు తీసుకో వాలని కోరారు.

యాగంటి క్షేత్రంలో మహిళా అఘోరి

విశాలాంధ్ర- బనగానపల్లె : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన మహిళ అఘోరి (నాగసాధు) శనివారం తెల్లవారుజామున బనగాన పల్లె మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి కర్నూలు నుంచి యాగంటి క్షేత్రానికి పాదయాత్ర బయలుదేరిన అఘోరి కారణంగా కర్నూల్ హైవేలో ట్రాఫిక్ రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు ఓర్వకల్లు నుంచి ప్రత్యేక వాహనంలో యాగంటి క్షేత్రానికి బందోబస్తు మధ్య తీసుకవచ్చారు. అయితే అర్ధరాత్రి సమయం కావటంతో రాత్రి క్షేత్రంలో బస చేసిన ఆమె శనివారం తెల్లవారుజామున ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం ప్రచారంలో భాగంగా దక్షిణ భారతంలో శైవ క్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు తెలిపారు. యాగంటి క్షేత్రానికి రాక సందర్భంగా బనగానపల్లె పోలీసులు బందోబస్తు చేశారు.

అసభ్య పోస్టింగ్‌లను నియంత్రింయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సోషల్ మీడియాలో అసభ్య పోస్టింగ్‌లను నియంత్రించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి కోరారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బిందు మాధవ్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలతో అసభ్య పోస్టులు పెడుతున్నారన్నారు. అసభ్య పోస్టింగ్‌లు ఎవరు పెట్టినా పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారని తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో మేయర్ బీవై రామయ్య, పత్తి కొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, కోడుమూరు ఇంచార్జ్ సతీష్, వైసీపీ వున్నారు.

పట్టణ సీఐని బదిలీ చేయొద్దు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పట్టణ సిఐ రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా, ఎవరితో ఎక్కువగా మాట్లాడకుండా ప్రజల సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా నిజాయితీగా పనిచేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నమని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న అన్నారు. అలాంటి సీఐ ప్రజలకు నిజంగానే ఒక నాలుగవ సింహం వచ్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేసేలోపు బదిలీ చేయడం చాలా బాధాకరమన్నారు.

చేతిపంపుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని తారాపురం గ్రామంలో చెడిపోయిన చేతిపంపుకు శనివారం మెకానిక్ పౌలయ్య స్థానికుల సహాయంతో చేతి పంపులకు మరమ్మతులు చేశారు. చేతి పంపులోని పైపులు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. చేతి పంపుల ద్వారా నీళ్లు రావడంతో చుట్టూ పక్కల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులు సర్పంచుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని క్రయవిక్రయాలు జరుగును

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు: ఈ నెల 11, సోమవారం నుండి కర్నూలు మార్కెట్ యార్డ్ నందు ప్రతిరోజు అన్ని రకముల పంట ఉత్పత్తులు క్రయవిక్రయాలు జరుగుతాయని మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి ఆర్ విజయలక్ష్మి శనివారం ప్రకటనలో తెలిపారు. ఉల్లిగడ్డలు జంబో షెడ్డునందు, కందుల షెడ్డు ఏసీ షెడ్లో నందు మాత్రమే దించుకొనవలెనని తెలిపారు. రైతులు తమ పంట ఉత్పత్తులను గ్రేడింగ్ చేసుకొని వచ్చిన యెడల మార్కెట్ యార్డ్ నందు మంచి ధర లభించునని అన్నారు.

ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-సి.బెళగల్ : 18 ఏళ్ళు పూర్తయిన యువతి, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసు కోవాలని తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి. శని వారం మండల కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించి పోలింగ్ కేంద్రాలలో బీఎల్‌ఓలు నమోదు కార్యక్రమం పరిశీలించారు.

నేత్రదానంతో ఇద్దరికి కంటి వెలుగునిచ్చిన రెడ్డి..

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూల్ నగరంలోని రాజేంద్రనగర్ చెందిన ఎం.రామేశ్వర్ రెడ్డి తన మరణానంతరం రెండు నిండు ప్రాణాలకు నేత్రదానం చేశారు. శుక్రవారం మరణించిన తర్వాత తమ కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులందరిని మానవతా సంస్థ కన్వీనర్ మనోహర్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లా డుతూ చని పోయిన 15 నిమిషాల లోపల విషయం తెలుసుకొని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి మోడరన్ ఐ హాస్పిటల్ వారికి సమాచారం ఇవ్వగా, వారు స్పందించి జరగాల్సిన కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేశారన్నారు. అనం తరం మానవతా సంస్థ వారు బాడీ ఫ్రీజర్ బాక్స్, శాంతిరథం ఏర్పాటు చేసి అంత్యక్రియలకు సహకరిం చామన్నారు. మానవతా సేవా సంస్థ కమిటీ చైర్మన్ జి.యుగంధర్ రెడ్డి, న్యాయవాది నాగమల్లేశ్వర్ రెడ్డి, ఆత్మీయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, నాగేళ్ల పాల్గొన్నారు.

రెండో విడత జిల్లాకు మూడు పదవులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత నామినేటెడ్ పోస్టులను రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేశారు. రెండవ విడత నామినేటెడ్ పోస్టుల విడుదలలో కర్నూలు జిల్లాకు రెండు పోస్టులు దక్కాయి. టీడీపీ రాష్ట్ర ప్రదన కార్యదర్శి సోమిశెట్టి వెంక టేశ్వర్లకు రెండవ సారి కుడా చైర్మెన్ పదవి వరించింది. ఆలూరు నియో జకవర్గం నేత కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడు కుమార్తె ఆస్పరి మాజీ జడ్పీటీసీ బొజ్జమ్మకు రాష్ట్ర వాల్మీకీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఆదోనికి చెందిన దేవేంద్రప్పకు వరిం చింది. చాలా మంది నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మొదటి విడత మూడు పదవులు వరించగా, రెండవ విడత కూడా మరో మూడు పదవులు వరించాయి.